10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

ఆర్ అండ్ బి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడిపించేందుకు

# 42.50లక్షలు మంజూరు

మైదుకూరు -తాటిచర్ల ఆర్ అండ్ బి రోడ్డుకు 10 లక్షలు

గిద్దలూరు- రాజుపాలెం- ఎడమ కళ్ళు రోడ్డుకు 28 .50లక్షలు

కొమరోలు -సింగరి పల్లె ,కొమరోలు- రెడ్డిచర్ల రోడ్లకు 15 లక్షల మంజూరు

ఆర్ అండ్ బి శాఖ డి ఈ అనిల్ కుమార్ రెడ్డి

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 3**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్లపై ఏర్పడిన గుంతల పూడ్చివేత కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలంలోని ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతులకు 42.5 లక్షలు మంజూరయ్యాయని ఆర్ అండ్ బి శాఖ డీఈ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కొమరోలు మండలంలో మైదుకూరు- తాటిచెర్ల ఆర్ అండ్ బి రోడ్డు, కొమరోలు- సింగర్ పల్లి రోడ్డు ,కొమరోలు- రెడ్డి చర్ల రోడ్డు తో పాటు గిద్దలూరు రాజుపాలెం ఎడమ కళ్ళు ఆర్ఎన్బి రోడ్లు ఉన్నాయి. సదురు రోడ్లపై గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. ముఖ్యంగా కొమరోలు నుంచి ఎడమ కళ్ళు, రాజుపాలెం మీదుగా గిద్దలూరు వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నుంచి గిద్దలూరు గ్రామం వెలుపల గల ఆంజనేయ స్వామి ఆలయం వరకు సింగిల్ రోడ్డు ఉన్నది .అంతేకాక సదరు రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడి ఉన్నందువల్ల ద్విచక్ర వాహనదారులు ,ఆటోలలో, బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు కుదుపులకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ,వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక రాజుపాలెం పంచాయతీలోని ద్వారకచర్ల వద్ద రోడ్డుపై లోతైన గోతులు ఏర్పడి ఉన్నాయి .అలాగే కొమరోలు - సింగరిపల్లి ,కొమరోలు- రెడ్డిచెర్ల రోడ్లపై కూడా అక్కడక్కడ గొంతులు



గోతులు ఏర్పడి ఉండి వాహనదారులను ప్రయాణికుల ఆందోళన గురి చేస్తున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడిపించి వాహనదారులకు ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రోడ్లపై గల గుంతలను పూడిపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఈనెల రెండవ తేదీ సాయంత్రం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ద్వారకచర్ల వద్ద రోడ్ల అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ చేశారు. ఆ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ డి ఈ ఈ అనిల్ కుమార్ రెడ్డి పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ, కొమరోలు మండలంలోని ఆర్ అండ్ బి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడిపించేందుకు 42. 50 లక్షలు మంజూరయ్యాయి చెప్పారు. వాటిల్లో మైదుకూరు- తాటిచెర్ల ఆర్ అండ్ బి రోడ్డుకు (యం. టి రోడ్డు )10 లక్షలు, గిద్దలూరు -రాజుపాలెం -ఎడమ కళ్ళు ఆర్ అండ్ బి రోడ్డుకు(జి. ఆర్. ఈ రోడ్డు) 28.50 లక్షలు, మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఇక కొమరోలు- సింగర్ పల్లి (కే.యస్ రోడ్డు,),కొమరోలు రెడ్డి చర్ల రోడ్ల(కే. ఆర్ రోడ్డు) అభివృద్ధికి 15 లక్షలు మంజూరయ్యాయని డి ఇ తెలిపారు కాదా గిద్దలూరు వద్ద గల 0/0 నుంచి 9వ నెంబర్ కిలోమీటర్ స్టోన్ వరకు ఏర్పడిన గుంతలను పూడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన వివరించారు. త్వరలో రోడ్లపై ఏర్పడి ఉన్న గుంతలను పూడిపించే కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఆయన వివరించారు.

## జిల్లా రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

నెల్లూరు లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధ్యక్షతన జరిగిన జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్ లో నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎన్ .యం.డి ఫరూక్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లా ఇతర శాసనసభ్యులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ ప్రజలకు త్రాగు, సాగునీరు అందించే రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల ప్రాజెక్టు నుంచి రావాల్సిన 1.5 టిఎంసిల నీటిని సకాలంలో రాళ్లపాడు ప్రాజెక్టుకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో వరి సాగు చేయాలంటే పంటకు పూర్తిస్థాయిలో నీరు కావాలని ఆ మేరకు సోమశిల నీటితో ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి సమావేశంలో తెలిపారు. రామాయపట్నం పోర్ట్ నుంచి ఎగుమతి దిగుమతులు జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం వలన కందుకూరు నియోజకవర్గంలో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఫరూక్

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు, నవంబర్ 3**

ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ సమావేశంలో అనేక ముఖ్యమైన శాఖల పనితీరును కూలంకషంగా చర్చించడం జరిగిందని, ఇక్కడ తీసుకున్న నిర్ణయాలను ఆచరణ చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అన్నివిధాల అందుబాటులో వుండి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తనను నియమించినందున సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులందరూ హాజరై సహకరించారని, అందుకు అందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి సగౌరవంగా ఆహ్వానం పలకడం పొరపాటు జరిగిందని, ఇది బాధాకరమైన విషయమని, దీనికి అందరం చింతిస్తున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

**ఎంపీ వేమిరెడ్డికి అందరి తరపున క్షమాపణ చెబుతున్నాం..: మంత్రి ఆనం**

డిఆర్‌సి సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డిని సగౌరవంగా ఆహ్వానించకపోవడంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందరి తరపున క్షమాపణలు చెప్పారు. ప్రజాప్రతినిధుల పట్ల అగౌరవంగా వ్యవహరిస్తే ఊరుకోమని, ప్రజాప్రతినిధులను తప్పకుండా గౌరవించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి విషయంలో పశ్చాత్తాప పడుతున్నాం, అందరం బాధను వ్యక్తీకరిస్తున్నామన్నారు. ఇలాంటి లోపాలు మళ్ళీ జరగకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**త్వరలో జిల్లాలో ఎయిర్‌పోర్టు... : మంత్రి నారాయణ**

దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పోర్టులు, ఎయిర్‌పోర్టులు అవసరమని, వీలైనంత త్వరలో దగదర్తిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు, ఇందుకు ఢిల్లీలో చర్చించామని, కమిటీ కూడా పరిశీలనలకు మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుపై ఎస్పీకి ఆదేశాలిచ్చామని, చింతారెడ్డిపాలెం, కనుపర్తిపాడు కూడళ్ల వద్ద ఫ్లఓవర్ వంతెల నిర్మాణానికి ఇప్పటికే ఎన్‌హెచ్ అధికారులతో చర్చించినట్లు చెప్పారు.

**జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు...: కలెక్టర్ ఆనంద్**

జిల్లాలో వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో జల్‌జీవన్ మిషన్ పనులు, ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా రోడ్లను మరమ్మతులు చేపడుతూ గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులకు నియోజకవర్గానికి 80 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు 43 కోట్లు జిల్లాకు మంజూరైనట్లు చెప్పారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి రక్షిత మంచినీటి పథకాలను నిర్మించి పంచాయతీలకు అప్పగించడం







జరుగుతుందని, వీటి నిర్వహణను పంచాయతీలు చూసుకోవాలని చెప్పారు. ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు లేని గిరిజనులను పదివేల మందిని గుర్తించి, వీరికి స్పెషల్ డ్రైవ్ ద్వారా గత మూడునెలల్లో సుమారు వెయ్యిమందికి కార్డులు ఇప్పించామని, వీటిపై కూడా పూర్తిస్థాయిలో సమీక్ష చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల ఏపిఐఐసి భూములకు సంబంధించి రైతులకు నగదు చెల్లింపు చేయడం జరిగిందని, దీనికి అటవీశాఖ అభ్యంతరాలున్న దృష్ట్యా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు.

**గత ఐదేళ్లలో అక్రమాలకు విచారణ చేపట్టండి... : ఎమ్మెల్యే సోమిరెడ్డి**

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇరిగేషనన పనులపై విచారణ చేపట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహననరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణను నిర్లక్ష్యం







చేసిందన్నారు. గత ఐదేళ్లలో ఎన్ని నీటిగుంటలు తవ్వారో, ఎన్ని సూక్ష్మ బిందు సేద్య పరికరాలు ఎంతమందికి ఇచ్చారో, ఎన్ని నిధులు ఖర్చు చేశారో తెలపాలని అధికారులను నిలదీశారు. గిరిజనులు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని తన నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి ఆధార్ కార్డులు ఇవ్వాలని ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు.

**లష్కర్లకు జీతాలు ఇవ్వండి...: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

జిల్లాలో ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లష్కర్లకు జీతాలు ఇవ్వడం లేదని, కొంతమందిని తొలగిస్తున్నారని, ఈ చిరుద్యోగులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల జాబితాను సక్రమంగా తయారుచేయాలని అధికారులకు సూచించారు.



కోవూరులో ఇరిగేషన్ పనులకు 6.30 కోట్లు మాత్రమే మంజూరు చేశారని, మరింత ఎక్కువ నిధులు కేటాయించి కాలువల్లో పూడికతీత పనులను ఎక్కువగా చేపట్టాలన్నారు.

**నెల్లూరు రూరల్‌లో మూడు బ్రిడ్జిల నిర్మించేందుకు చర్యలు చేపట్టండి...: ఎమ్మెల్యే కోటంరెడ్డి**

నెల్లూరు పరిధిలో ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేందుకు పొట్టేపాలెం కలుజు వద్ద, కొత్తూరు సమీపంలోని తెలుగుగంగ కార్యాలయం వద్ద, నెల్లూరు సమీపంలో ఇరుగాళమ్మ కూడలి వద్ద వంతెనలను నిర్మించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ మూడు వంతెనలను నిర్మించేందుకు కృషి చేయాలని మంత్రులను కోరారు. ఆమంచర్ల వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 562 ఎకరాలను సేకరించి రైతులకు 50 కోట్ల మేర పరిహారం కూడా చెల్లించడం జరిగిందని, ఫారెస్టు డిపార్టుమెంటు చెబుతున్న అడ్డంకులపై మంత్రులు, కలెక్టర్ దృష్టిసారించి ఈ పారిశ్రామికవాడను పూర్తిచేస్తే సుమారు 10వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని కోటంరెడ్డి చెప్పారు. కొమ్మలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

**రాళ్లపాడుకు 1.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలి: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి....**

సోమశిల జలాశయం నుంచి రాళ్లపాడు రిజర్వాయర్‌కు 1.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ప్రతిసారి అర టిఎంసి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని, ఈసారి 1.5 టిఎంసిలను విడుదల చేస్తే రాళ్లపాడు ఆయకట్టు కింద రైతాంగం వరిసాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు.

**యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టండి...: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

జిల్లాలో పిఎసిఎస్‌లు, మార్క్‌ఫెడ్‌ల ద్వారా యూరియా సరఫరా చేయాలని, బయటమార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అన్నారు. వర్షాలకు చెరువులన్నీ నిండాయని, మేజర్ ఇరిగేషన్ పనులపై దృష్టిసారించాలని సూచించారు. లష్కర్లకు ఓఅండ్‌ఎం ఫండ్స్ నుంచి జీతాలు ఇవ్వాలని, ఎఫ్‌డిఆర్, ఓఅండ్‌ఎంకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. దెబ్బతిన్న కలుజులకు మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలు తెచ్చేది చంద్రబాబు అని, అభివృద్ధి చేసేది చంద్రబాబేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కల్యాణ్ చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, ఇన్‌చార్జి డిఆర్వో అనూష, జడ్పీ సిఇవో జె.మోహన్‌రావు, సిపివో ఎస్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, ఇరిగేషన్ , ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈలు వెంకటరమణారెడ్డి, దేశాయ్‌నాయక్, గంగాధర్, వెంకటరమణ, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజాకుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని, ఆత్మకూరు ఆర్డీవో పావని తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మహిళ నాగమ్మ మృతికి సీపీఎం ఘననివాళి

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 03**

మండలంలోని చేవూరు గ్రామ సీపీఎం అభిమాని, ఆదర్శ మహిళ, బాచిన నాగమ్మ (86) శనివారం చేవూరు గ్రామంలో మృతి చెందారు. అంత్యక్రియలు ఆదివారం నిర్వహించగా, సీపీఎం నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. నాగమ్మ ప్రతి ఒక్కరూ చదువుకోవాలి అనే లక్ష్యంతో, తన బిడ్డలను కూడా బాగా చదివించిందని, తన కుమారుడు బాచిన వెంకటేశ్వర్లు (బీవీ) ఉన్నత చదువులు కోసం తిరుపతి, నెల్లూరు వెళ్లి అక్కడ అభ్యుదయ భావాలతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో కీలక స్థానాల్లో పనిచేశారన్నారు. చేవూరు సీపీఎం నాయకులు నూతలపాటి నరసింహం కుమార్తె ఝాన్సీతో వివాహం జరిగిన దగ్గర నుండి తన తల్లి సహకారంతో పదిమందికి విద్య అందించాలని లక్ష్యంతో పని చేశారన్నారు. 1992లో కావలిలో బివిఎస్ఆర్ స్కూలు ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్య అభ్యసించారు. ఇందులో నాగమ్మ ప్రోత్సాహం చాలా మెండుగా ఉందని కొనియాడారు. 2000 సంవత్సరం నుండి చేవూరులో సాయి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి చుట్టుపక్కల గ్రామాల పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకురావడంలో కృషి చేశారన్నారు. నాగమ్మకు మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలిపినదన్నారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, కావలి ప్రాంత నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, ప్రజానాట్యమండలి నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు, చేవూరు సిపిఎం నాయకులు నూతల పాటి వెంకటేశ్వర్లు, ఇరువురి బ్రహ్మయ్య, వర్థినేని సిద్దయ్య, చేవూరి రాజగోపాల్, దణ్యాసి పిచ్చయ్య, నాగమ్మ కుటుంబ సభ్యులు, బి వెంకటేశ్వర్లు, ఝాన్సీ, నూతల పార్టీ శ్రీనివాసులు, అనసూయమ్మ, తదితరులు పాల్గొని నాగమ్మ కు నివాళులర్పించారు.





## తెలుగు బాప్టిషన్ చర్చిలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించిన పూల మాలాద్రి (విజయ స్టూడియో)



**పెన్ పవర్ పామూరు నవంబర్ 3**

పట్టణంలోని సి .ఎస్ .పురం రోడ్ లో తెలుగు బాప్తిసం చర్చి నందు ఆదివారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల మాలాద్రి (విజయ్ స్టూడియో) ఏసుప్రభు వారికి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించి . అనంతరం పూల మాలాద్రి చేతుల మీదగా చర్చి లో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా తెలుగు బాప్టిషన్ చర్చి మెంబర్లు పూల మాలాద్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంక యోబు, పాస్టర్ జోసఫ్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ అంటే మాటల్లో వినడమే కానీ కళ్ళతో చూడటం అంటే ఇదేనేమో....

బాపట్ల రూరల్ పోలీసులతో కలసి బాపట్ల సూర్యలంక సముద్ర తీరానికి వచ్చిన పర్యాటకులు సెల్ఫీ దిగుతున్న దృశ్యం ఇది....



**పెన పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 3**

సూర్యలంక సముద్ర తీరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అవసరాలను తీరుస్తూ సూర్లంక సముద్రతీరం వెంబడి అనుక్షణం పోలీసులు గస్తీ కాస్తు, ఫ్రెండ్లీ పోలీసులు అనిపించుకుంటున్నారు బాపట్ల రూరల్ పోలీసులుపోలీసులు పట్ల ఉన్న అభిమానాన్ని కొందరు పర్యాటకులు సెల్ఫీ దిగుతూ వారి అభిమానాన్ని చాటుకున్నారు.

## రాచర్ల గ్రామంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 3**

రాచర్ల గ్రామంలో ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కుప్పాల రమేష్ బాబు , రాచర్ల ఐటీడీపీ మండల అధ్యక్షులు పఠాన్ సనాఉల్లాఖాన్ లను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం పరామర్శించి వారి ఇరువురి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారితో పాటు మండల అధ్యక్షులు కటికే యోగానంద్, గోపిరెడ్డి జీవన్ రెడ్డి మరియు పలువురు టీడీపీ నాయకులు పాల్గోన్నారు.

## ఆకుల గజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా రిపోర్టర్ శివ తనయుని అన్నప్రాసన కార్యక్రమం



**పలమనేరు నవంబరు 03,(పెన్ పవర్)**

నియోకవర్గంలో అందరివాడు అన్నదాన ధర్మకర్త అంటే డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ అని తెలియని వారు ఉండరు ఇప్పటికే ఆయన చేసిన సేవా కార్యక్రమాలకు ఎన్నో ప్రతిభ అవార్డులు ప్రముఖులు చేతుల మీదుగా అందుకున్నారు. ఆయనను నమ్మిన వారి కోసం ఏమైనా చేసే మనసత్వం ఆయన సొంతం అని ఈరోజు మరో మారు రుజువైంది వివరాల్లోకెళితే.. పలమనేరు నియోజకవర్గంలో న్యూస్ రిపోర్టర్ గా పనిచేస్తున్న శివ కుమార్,హరిత దంపతులు ను బిడ్డలగా భావించే ఆయన ఆ దంపతుల తనయుడు,చిన్నారి వేదాంత్ శౌర్య అన్నప్రాసన కార్యక్రమాన్ని తానే స్వయంగా దగ్గరుండి జరిపించారు. ఈ ఒక్క సంఘటన నమ్మిన వారి కోసం ఆయన ఏమైనా చేస్తారు అనడంలో సందేహం లేదు. తండ్రి స్థానంలో ఉండి అన్నప్రాసన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించడం ఆయన గొప్ప మనసు ఏంటో తెలిసింది. అదేవిధంగా తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేసి మరో మారు అన్నదానక ధర్మకర్త అనిపించుకున్నారు. ఈ కార్యక్రమం రిపోర్టర్ శివ ఇంట్లో జరిపించి దంపతులను, వారి బిడ్డను ఆశీర్వదించి జీవితాంతం నేను మీకు ఉన్నాను అన్న భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమం పట్ల శివ కుమార్,హరిత దంపతులు తండ్రి స్థానంలో ఉండి తమ కొడుకు అన్న ప్రాసన కార్యక్రమం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో పలమనేరు నియోజకవర్గం రిపోర్టర్లు, గజేంద్రప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.

## తీగలేరు కాలువ రైతులకు సంజీవని

## తీగలేరు 5వ బ్లాక్ పొడిగింపే పుల్లలచెరువు మండలానికి శ్రీరామరక్ష

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 3**

ప్రకాశం జిల్లాలో విసిరి వేసినట్లుగా ఉన్న పుల్లలచెరువు మండలం కరువు కాటకాల్లో మునిగిఉందని,పుల్లలచెరువు మండలానికి తీగలేరు కాలువ సంజీవనిరైతు సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్దాని పూలసుబ్బయ్య భవనంలో ఏపి రైతుల నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గోని ప్రసంగించారు. . ఈ సమావేశానికి మన్నే సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉన్న పుల్లలచెరువు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నదని, ఎలాంటి సాగునీరు వనరులు లేక వ్యవసాయం సంక్షోభంలో ఉన్నదన్నారు. అలాగే తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టులోని అంతర్భాగమైన తీగ లేరు కాలువ 5వ బ్లాక్ ను పుల్లలచెరువు సమీపంలో ఉన్న చిన్న కండలేరు చెరువులో అనుసంధానం చేయుటకు వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ వారు జీవో ఆర్టి నెంబర్ 95 డిటి 3.3.017 ద్వారా సర్వే నిర్వహించారని తెలిపారు. సుమారు 11,500 ఎకరాల భూమి సాగులోకి వస్తుందని అంచనా నిర్ధారించారని గత ప్రభుత్వం వైఫల్యాల కారణంగా మంజూరు కాలేదన్నారు. వెంటనే ప్రస్తుత ప్రభుత్వము టి 5 కాలువను మంజూరు చేసి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని, నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి తీగలేరు ప్రాధాన్యత గురించి వివరిస్తామని తెలిపారు. పుల్ల చెరువు మాజీ మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ, లోకేష్ చొరవతో సర్వే పూర్తయిందని జోక్యం చేసుకొని మంజూరు చేయించాలని కోరారు. పార్టీలకతీతంగా ఈ ప్రాంత రైతుల కోసం జెండాలు పక్కన పెట్టి ఐక్యంగా పోరాడాలని కోరారు. రైతు నాయకులు కొర్లకుంట జానకి మాట్లాడుతూ వర్షాభావంతో ఈ ప్రాంతమంతా భూగర్భ జలాలు పడిపోయి మంచినీటి కొరత ఏర్పడుతుందని, ప్రాజెక్టు ద్వారా తీ గలేరు వచ్చినట్లయితే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అయ్యే ఖర్చు దాదాపు ప్రభుత్వానికి నెలకు నియోజవర్గ స్థాయిలో దాదాపు 5 కోట్ల మేర ప్రస్తుతం ఖర్చు పెట్టిందని ,ప్రాజెక్టు ద్వారా చిన్న కండ్లేరు మరియు చెరువులకు నీరు నింపితే సాగునీరు తాగునీరు సమస్యలకు పూర్తికి పరిష్కారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పుల్లలచెరువు మండల రైతు నాయకులు నాయకులు జానకి రఘు, రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య, రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాణాల రామయ్య, పుల్లలచెరువు మండల సీపీఐ కార్యదర్శి జి. గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి విశ్వరూపాచారి, డిహెచ్పిఎస్ నాయకులు రైతు నాయకులు తిరుమలయ్య, ప్రజానాట్యమండలి నాయకులు గుంటూరు శ్రీను మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్



**పెన్ పవర్ పామూరు నవంబర్ 03**

పట్టణములోని రెండవ ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు , డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు అని ఆకుపాటి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల సమగ్రాభివృద్ధి యే లక్ష్యం -సిపిఎం చీరాల మహాసభ తీర్మానం

**చీరాల, నవంబర్ 03,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి, అమ లు చేయాలని, సిపిఎం చీరాల ప్రాంతీయ మహాసభ ఏకగ్రీవం గా తీర్మానించింది. స్థానిక అంబే ద్కర్ భవనంలో, సిపిఎం చీరా ల ప్రాంతీయ 11వ మహాసభ నిర్వహించారు. సభకు సిపిఎం నాయకులు ఎం.వసంతరావు, డి.నారపరెడ్డి, చిరంజీవి అధ్య క్షత వహించారు. సభలో సిపి ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు రాలు డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగ య్య మాట్లాడారు. వేట విరా మ సమయంలో, మత్స్యకా రులకు ప్రభుత్వమిచ్చే జీవన భృతి, కుటుంబానికి రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాడరేవు సముద్ర తీ రంలో మినీ హార్బర్ నిర్మాణం చేయాలని కోరారు. వాడరేవు నుండి రామాపురం వరకు, పర్యాటక రంగం అభివృద్ధికి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టా లని కోరారు. పట్టణ జనాభాకు తగినస్థాయిలో, పారిశుధ్య కా ర్మికుల సంఖ్యను పెంచి, పారి శుధ్య పరిస్థితి ని, మెరుగు పర చాలని కోరారు. కుందేరు ఆక్ర మణలు తొలగించి, అభివృద్ధి చేయాలని అన్నారు. చీరాలని పారిశ్రామికంగాఅభివృద్ధి చేసేం దుకు, ఈపూరుపాలెం ఆటోన గర్ స్థలంలో,మౌలిక వసతులు కల్పించాలని, గవినివారిపాలెం ఎత్తిపోతల పధకానికి ప్రస్తుతం ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ ద్వారా మురుగునీటిని ఇస్తున్నందున భూములు కలుషితమై రైతులు పంటల నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, వ్యవసాయ భూములను దృష్టిలో ఉంచుకుని చివరి భూములకు నీళ్లు అందించే విధంగా ఎత్తిపోతల పథకాల పరిధిలో ఆయకట్టు స్థిరీకరించి సాగునీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ సముద్రంలో కలిసే ప్రాంతంలో అన్యాక్రాంతమైన సీమౌత్ ప్రాంతాన్ని, పునః పరిశీలన చేయాలని, గవినివారిపాలెం, విజయలక్ష్మీపురం, పచ్చమొగిలి ప్రాంతాల్లో, వ్యవసాయ భూముల్లోకి వస్తున్న సముద్రపు ఉప్పునీటి ప్రమాదాన్ని నివారించి వ్యవసాయ భూములు కాపాడేందుకు చర్యలు చేపట్టాలని తీర్మానించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే పంట కాల్వల్లోని గుర్రపుడెక్క, తూటికాడ తొలగించి




సాగునీటిని ఇవ్వాలని కోరారు. వాడరేవు, పిడుగురాళ్ల కొత్తబైపాస్ నిర్మాణ ప్రాంతాల్లో ప్రస్తుతం రాకపోకలకు సాగిస్తున్న అన్ని రహదారుల వద్ద బైపాస్ అండర్‌పాస్, సర్వీసు రోడ్లు కల్పించే విధంగా, చర్యలు చేపట్టాలని కోరారు. చేనేత వృత్తిలో ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా, చేనేత పార్కు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పేరుకు పోయిన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వం ఆప్కో ద్వారా చర్యలు చేపట్టాలని కోరారు. చీరాల పట్టణంలో గతంలో మంజూరై, నిలిచిపోయిన కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు, చర్యలు చేపట్టాలని కోరారు. బాపట్ల, చీరాల పట్టణాల మధ్యలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి, జిల్లా కేంద్ర శాశ్వత భవనాలు నిర్మాణం చేయడం ద్వారా, రెండు పట్టణాలను సమాంత రంగా అభివృద్ధి చేసేందుకు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చీరాల పట్టణంలో అర్హులైన పేదలు అందరికీ, ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మాణం చేసేందుకు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భూమి కొనుగో లు చేసైనా సరే, పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. జీవాలకు భీమా కల్పించడంతో పాటు, సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలను, సకాలంలో ఉచితంగా ఇవ్వడం ద్వారా, పెంపక దారులను కాపాడాలని, పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సా హకం అందించాలని డిమాండ్ చేశారు. సభలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ ముజుం దార్, చీరాల ప్రాంతీయ కార్య దర్శి ఎన్.బాబురావు, బి.హరి ప్రసాద్, ఎం.అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్కే గ్రీన్ వ్యాలీ వెంచర్ ప్రారంభం

### ప్రత్యేక పూజలు చేసి, ప్రారం భించిన చీరాల ఎమ్మెల్యే ఎం. ఎం.కొండయ్య దంపతులు







**చీరాల, నవంబర్ 03,పెన్ పవర్**

పేద మధ్యతరగతి ప్రజలకు, అందుబాటులో ఉండేలా, ఏర్పాటు చేస్తున్న ఆర్కే గ్రీన్ వ్యాలీ 5డి ని, ప్రజలందరూ సద్విని చేసుకోవాలని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య( ఎం.ఎం. కొండయ్య)పిలుపునిచ్చారు. విశాఖపట్నం, రేడివి గ్రామం నందు, ఆర్కె గ్రీన్ వ్యాలీ 5డి వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి, ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య, ఆర్కే టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీ అమర్నాథ్ లు హాజరయ్యారు. ప్రత్యేక పూజలను నిర్వహించి, వెంచర్ ప్రారంభోత్సవం చేశా రు. సతీసమేతంగా, పూజా కా ర్యక్రమం నిర్వహించిన అనం తరం, చీరాల ఎమ్మెల్యే కొండ య్య మాట్లాడుతూ, పేద, మ ధ్యతరగతి కుటుంబాలకు సై తం అందుబాటులో ఉండేలా, ఏర్పాటుచేసిన ఈ వెంచర్ ను, ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్కే గ్రీన్ వ్యాలీ సిబ్బంది, ప్రజ లు తదితరులు పాల్గొన్నారు.

## జీవీకేసీ స్వామి దయానంద సేవాశ్రమ విద్యార్థులకు పరు పుల పంపిణీ




**వేటపాలెం, నవంబర్ 03,పెన్ పవర్**

వేటపాలెం లో గల జీవీకేసి స్వామి దయానంద సేవాశ్రమం లోని, విద్యార్థుల సౌకర్యార్థం, పట్టభద్రుల సంఘం పిలుపు మేరకు, పూర మస్తాన్ రావు, శివరాజకుమారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, వసతి గృ హ విద్యార్థులకు, 40 పరుపు లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మస్తాన్ రావు మాట్లా డుతూ, విద్యార్థులలో ఏకాగ్రత తో పాటు, సమయ పాలన అలవరుచుకోవాలని పిలుపు నిచ్చారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులుప్రత్తి వెంకట సుబ్బా రావు మాట్లాడుతూ, మస్తాన్ రావు సేవలను కొనియాడు తూ, చీరాల ప్రభుత్వ ఆసుప త్రి నందు, రోగులకు ఉచిత భోజనం అంద జేయడం గొప్ప విషయమని ప్రశంసిస్తూ, వస తి గృహంలో బాలుర సౌకర్యా ర్థం కోరిన వెంటనే స్పందించి, 40 పరుపులను, దాతల సహ కారంతో, ట్రస్టు ద్వారా సేకరిం చి, పంపిణీ చేయడం అభినం దనీయమన్నారు. పరుపులతో పాటు పెన్నులు,ఎరేజర్లు,షార్పె నర్స్ పంపిణీ చేశారు. విశ్రాంత ప్రిన్సిపాల్ నాగమాంబ మాట్లా డుతూ, దాతలు అందజేసిన సహకారంతో, విద్యను అభ్య సించి, ఉన్నత స్థాయికి ఎదగా లని కోరారు. సంఘ కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ,కొన్ని వేలమంది కి విద్యాబోధన చేసిన నాగబా బుకి, నిరంతర సేవలో ఉండే మస్తాన్ రావు, శివరాజకుమా రి లకు ప్రత్యేకమైన ధన్యవాదా లు తెలియజేశారు. కార్యక్రమం లో సంఘ సభ్యులు దిలీప్ కు మార్, మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు శ్రీమన్నారాయణ, సుబ్బారా వు, లలిత, సేవక్ సుబ్రహ్మ ణ్యం, లక్ష్మి, వీరమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సంబంధాలు ఉంటేనే మెరుగైన ఫలితాలు

## నెల్లూరుకు అదనపు బస్సులు పెంచుతాం -ఆర్టీసీ ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు






**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

ఆర్టీసీ సిబ్బంది ప్రజలతో మమేకమై సత్సంగం కొనసాగిస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయని ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు అన్నారు. నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు కందుకూరు డిపో కి సాధారణ తనిఖీ లో భాగంగా డిపో కి విచ్చేశారు. వారికీ డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ సిబ్బంది పుష్పలతో పూలమొక్కలతో ఘన స్వాగతం పలికారు. తరువాత ఇ. డి డిపో లో గ్యారేజ్ ఆవరణంలో మొక్కను నాటారు. తదుపరి డిపో నందు నూతనంగా కార్తీక మాసం సందర్భంగా పంచరామలు, అరుణాచలం, శబరిమల క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు గురించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.తమ ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్,కండక్టర్ మెకానిక్ లకు ప్రశంస పత్రాలు నగదు బహుమానాలను అందించారు. సిబ్బంది అందరూ కూడా తమ విధులను చాలా భాద్యతగా నిర్వర్తించాలని ప్రజా సత్సంబంధాలు ఏర్పార్చుకొని ఇంకా మెరుగైన ఫలితాలు సాధించి తోటి సిబ్బందికి ఆదర్శప్రాయంగా నిలవాలని, సంస్థ అభివృద్ధి కృషి



చేయాలనీ తెలియచేసారు. డిపో లోని ఏవైనా సమస్యలు ఉన్నను తమ దృష్టికి తీసుకోని రావాలని, వాటికీ త్వరితగతినా పరిస్కారం చూపుతమని తెలియజేసారు. అదేవిధంగా గతం నుంచి కూడా కందుకూరు డిపో కేఎంపిఎల్, ఈ పీకే నందు జోన్ లోనే మంచి పేరు ఉన్న డిపోగా తెలియజేసారు. ఇది అంతయు సిబ్బందికి అధికారుల పరస్పర తోడ్పాటు తోనే సాధ్యమవుతుంది అని తెలియజేసారు. డ్రైవర్, కండక్టర్లకి గ్యారేజ్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. చివరిగా తమకు ఘన స్వాగతం పలికిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్స్ సంతోష వారోత్సవాలలో భాగంగా డ్రైవర్లతో కలిసి ముచ్చటించారు. డిపో సిబ్బందికి మీటింగ్ నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చినారు.స్పెషల్ ఆపరేషన్స్ లో కందుకూరు డిపోకి మంచి పేరు ఉంది అని కొనియాడారు.ప్రయాణికుల సౌకర్యర్థం వారి కోరికను మన్నించి కందుకూరు నుంచి నెల్లూరు కు బస్సు సర్వీసులు పెంచడం గురించి కూడా త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని అలాగే వైజాగ్ సర్వీస్ గురించి కూడా ఒకసారి పునరాలోచిస్తామని, సింగరాయకొండ రైల్వే స్టేషన్ నుంచి కందుకూరు కి రాత్రి సమయంలో ట్రైన్ లింక్ సర్వీస్ ఏర్పాటు గురించి అలోచించి పరిస్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తూమాటి



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

నెల్లూరు లో జరిగిన జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్ లో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా కందుకూరు నియోజక వర్గంలోని రాళ్లపాడు ప్రాజెక్టు త్రాగు, సాగు నీటి సమస్యల గురించి, రామాయపట్నం పోర్టు అభివృద్ధికి సంబంధించి, తెట్టు విమానాశ్రయము, పరిశ్రమలు ఇతర అంశాలపై ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ప్రసంగించారు.

# యుటిఎఫ్ కందుకూరు కార్యవర్గం ఎన్నిక

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దామా కొండప నాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షులుగా రహంతుల్లా, అధ్యక్షులు దామా కొండపనాయుడు, ప్రధాన కార్యదర్శి చిత్తారి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షుడుగా మాల్యాద్రి, సహధ్యక్షురాలుగా సరోజమ్మ,కోశాధికారి వేణుగోపాల రెడ్డి, మహిళా కార్యదర్శి గా పాలూరి శారదాదేవి, ఆడిట్ సభ్యులు విప్రనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఇంత పెద్ద మండలానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తామని విద్య రంగ సమస్యల మీద రాజలేని పోరాటం కొనసాగిస్తామని వారి సందర్భంగా పేర్కొన్నారు.



# ఎక్సైజ్ శాఖ అవినీతి ఉద్యోగులకు అటెస్టులుండవా

**లిక్కర్ మాల్స్‌లో రెండు కోట్లు గోల్ మాల్ -ఎక్సైజ్ శాఖ ప్రభుత్వ ఉద్యోగుల అవినీతితో ఆదాయానికి గండి**

**కీలక సూత్రధారి ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ రమణ చౌదరి ఎక్కడ**

**ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న నిజాలు -ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం వలనే ఈ తప్పిదం జరిగింది**

**తక్షణమే రమణా చౌదరిని అరెస్టు చేయాలి -సుజన్ మాదిగ**



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 3**

ఒంగోలు లిక్కర్ మాల్స్ లో రెండు కోట్ల రూపాయల నిధులను స్వాహా చేసిన రమణ చౌదరి,ఆ శాఖ అధికారులను అరెస్టు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని దిగ మింగిన అధికారులను శిక్షించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే మద్యం షాపుల నిర్వహణ చేపట్టి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని నిర్ణయంతో ఒంగోలు పట్టణ కేంద్రాలలో లిక్కర్ మాల్స్ ఏర్పాటు చేశారు.ఆ మాల్ లలో క్రయ విక్రయాలని కూడా ఎక్సైజ్ శాఖ ఆధీనంలోనే జరుగుతాయి. పేర్నమిట్ట సమీపంలోని డిపో నుండి మాల్స్ కి లిక్కర్ రవాణా జరిగే సమయంలోనే, ప్రభుత్వానికి లెక్కలు చూపటంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తారుమారు చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్నారు.ఒంగోలు పట్టణంలో మంగమ్మ కాలేజీ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఒక లిక్కర్ మాల్ ,మంగమూరు రోడ్డు సమీపంలో మరొక లిక్కర్ మాల్స్ ను గత వై సి పి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు నిర్వహించారు. అయితే ఈ మాల్స్ లో వచ్చిన ఆదాయం ప్రభుత్వానికి చేరలేదనేది నగ్నసత్యం అన్నారు.ఎక్సైజ్ శాఖ పై స్థాయి అధికారుల నుండి, కిందిస్థాయి అధికారుల వరకు ప్రభుత్వం నిర్వహించే షాపులలో,వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వానికి చేరకుండా సొంతానికే స్వాహా చేసుకున్నారనే ఆరోపణలు పలుమార్లు వెల్లువెత్తిన,ఆ శాఖపై అప్పటి ప్రభుత్వం ఎలాంటి విచారణలుగాని చర్యలుగాని చేపట్టిన దాఖలాలు లేవన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,మాల్స్ లలో అందుబాటులో వచ్చిన ఆదాయంపై విచారణ చేపట్టగా మతిపోయే నిజాలు వెల్లడయ్యాయని,డిపో నుండి మాల్స్ కు మద్యం చేరే సమయంలోనే వాటికి స్కాన్ చేయకుండా అనధికారకంగానే మాల్ కి తరలించి, అమ్మకాలు చేపట్టి లక్షల్లో స్వాహా చేసుకున్నారన్నారు. దీనికి ప్రధాన సూత్రధారిగా ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమణ చౌదరి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారనేది ఆ శాఖ చేపట్టిన అంతర్గత విచారణ లోవెల్లడయింది ఇప్పటికే రెండు కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వానికి చెల్లించకుండా రమణ చౌదర, ఎక్సైజ్ శాఖ, పై అధికారులు స్వాహా చేసుకున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టినప్పటికీ రమణ చౌదరిని తప్పించి, మిగిలిన వారిపై విచారణ చేపట్టారని, అసలు నిందితులను పక్కదారి పట్టించే విషయంలో పెద్దస్థాయిలో అధికార దుర్వినియోగాన్ని చేపట్టినట్లు ఆరోపణలు నా వెల్లువెత్తాయన్నారు.తక్షణమే ప్రభుత్వం చేపట్టిన లిక్కర్ మాల్స్ లో జరిగిన అమ్మకాలపై, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వనికి రావాల్సిన ఆదాయాన్ని, దోచుకున్న కానిస్టేబుల్ రమణ చౌదరిని దీనిలో బాగా స్వామ్యం కలిగిన పై స్థాయి అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు..దీంతో పాటుగా,జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ,జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అధికారులు తో సంయుక్తంగా పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు..రెండు మూడు రోజుల్లోనే ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి ని కలిసి, రాష్ట్రస్థాయిలో విచారణ అధికారినీ నియమించాలని డిమాండ్ చేశారు.

# వేటపాలెం జర్నలిస్ట్ నిజాయితీ దొరికిన సెల్ ఫోన్ ను ఎస్ఐకి అప్పగించిన జర్నలిస్ట్ తన్నీరు శ్రీనివాసరావు

**వేటపాలెం, నవంబర్ 03,పెన్ పవర్**

జాతీయ రహదారి 216, బాపట్ల - వెదుళ్ల పల్లి మార్గ మధ్యలో, తనకు దొరి కిన సెల్ ఫోన్‌ను, వేటపాలెం జర్నలిస్ట్ తన్నీరు శ్రీనివాసరావు, నిజాయితీ గా వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లుకు, పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీనిపై ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దొరికిన వస్తువును, బాధ్యతగా, పోలీసులకు అప్ప గించడం అభినందనీయమని, నిజాయితీని చాటుకున్న జర్న లిస్ట్ తన్నీరు శ్రీనివాస రావుని, ఎస్సై యం.వెంకటేశ్వర్లు ప్రశంసించారు.నిజాయితీగా, బాధ్య తాయుతంగా వ్యవహరించి న జర్నలిస్ట్ శ్రీనివాసరావును, ఆ యా శాఖల అధికారులు, ఆ యారంగాల ప్రముఖులు, అభి నందించారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03**

పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం పొందేందుకు ముందస్తుగా పత్రాలు పంపిణీ చేశారు. చిలకలూరిపేట 33వ వార్డుకు చెందిన సారంగి ప్రభుకిరణ్ కు రూ.10 లక్షలు, గణుశునివారిపాలేనికి చెందిన పిన్నిటి రామస్వామికి రూ.1,08,600, దార్ల దీప్తికి రూ.2 లక్షల పత్రాలను ప్రత్తిపాటి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న, చేయించుకోవాల్సిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదనే ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వైద్యశాలలో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్నామన్నారు.

# ప్రపంచ సండే స్కూల్ డే ఘనంగా ర్యాలీ నిర్వహించారు






**దొనకొండ నవంబర్ 03 పెన్ పవర్**

మండల కేంద్రంలో ప్రపంచ బాలికల దినోత్సవం సండే స్కూల్ డే గా జరుపుకోవటం జరుగుతుంది. ఇందులో భాగంగా దొనకొండలో ఏబీఎన్ చర్చి వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయా చర్చిలో సండే స్కూల్ యొక్క ప్రాముఖ్యత వివరించారు. దొనకొండ లో ఏబీఎం చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ ప్రభుదాస్ మరియు సంఘ కమిటీ స్టాండింగ్ కమిటీ మరియు సండే స్కూల్ సూపర్డెంట్ ఎం మరియమ్మ ఆధ్వర్యంలో బేతల్ పురం నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఏబీఎం చర్చ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా చర్చిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సండే స్కూల్ యొక్క ప్రాముఖ్యత వివరించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుడు నడవవలసిన త్రోవను ఆర్కి నేర్పిస్తే పెద్దవారైనా దాని నుండి తొలగిపోవడంతో బైబిల్ వాక్యము ఆధారంగా మంచిని పంచేవారిగా మేలులు చేసేవారిగా బాలుడు మంచి నడవడిక మాట తీరు పెద్దలు దేవుడు యందు భయభక్తులు కలిగి ఉండటం చిన్నతనం నుంచి అలవర్చుకోవాలని మంచి వాక్కులను మంచి పాటలను నేర్పిస్తూ బైబిల్ సారాంశం వారికి వివరిస్తూ కీడు తలుపెట్టకుండా మేలు చేసేవారిగా ఉండాలని బోధించే వారిగా ఉండేదే సండే స్కూల్ అంటూ మిగిలిన రోజుల్లో స్కూల్లో విద్యాబుద్ధిని బోధిస్తుంటే సండే స్కూల్ సండే రోజు ఆ యొక్క చర్చిలలో దైవ వాక్యమును చిన్న పిల్లలకు నేర్పిస్తూ భక్తిశ్రద్ధలతో నడుచుకునేలాగున నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ సూపర్డెంట్ ఎం మరియమ్మ, వై మేరీబా, జి సరిత,యు ప్రశాంతి, ఎల్ ఆనంద్ నవీన్,కె సువర్ణ మరియు సంఘస్తులు సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన జిజిహెచ్ సూపరిండెంట్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03 :**

గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు నూతన సూపరిండెంట్ గా ఎన్నికైన చిలకలూరిపేట పట్టణానికి చెందిన డాక్టర్ రమణ యశస్వి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అయన ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. రమణ యశస్వి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను నిరుపేదలకు ఉపయోగపడేలా సహాయ సహకారాలు అందేలా చూస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రాజా రమేష్, టీడీపి స్టేట్ టి ఎన్ ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పండుగ సంబరాలను తలపిం చేలా ముగిసిన రోటరీ యువ జన వారోత్సవాలు

### అలరించిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు -విజేతలకు ప్రోత్సాహక నగ దు బహుమతులు అందించిన సభ్యులు

### అత్యంత ఘనంగా, స్ఫూర్తి దాయకంగా ముగిసిన రోటరీ యువజన వారోత్సవాలు

**చీరాల, నవంబర్ 03, పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల, ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయు క్త ఆధ్వర్యంలో, రోటరీ సామా జిక భవనం నందు, అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రారంభమైన రోటరీ యువజన వారోత్సవా లు, నవంబర్ మూడవ తేదీ ఆదివారంతో, అత్యంత ఘనం గా స్ఫూర్తిదాయకంగా ముగిశా యి. చిన్నారుల నుండి పదవ తరగతి విద్యార్థులవరకు, వివి ధ రకాల పోటీలను నిర్వహిం చి, బహుమతులను అందించి ప్రోత్సహించారు. రోటరీ, ఇన్న ర్ వీల్ క్లబ్ ల సభ్యులందరి స మిష్టి సహకారంతో, యువజన వారోత్సవాలలో చదరంగం, పాటల పోటీలు, చిత్రలేఖన పోటీలు, వక్తృత్వ పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్, క్విజ్ పోటీలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలను, అత్యంత స్ఫూర్తిదా యకంగా, ఆసక్తికరంగా, ఆహ్లా దకర వాతావరణంలో, పండు గ సంబరాలను తలపించేలా నిర్వహించారు. యువజన వా రోత్సవాలలో భాగంగా, ముగిం పు రోజు





నిర్వహించిన "డ్యాన్స్ బేబి డ్యాన్స్" పోటీలు విశేషం గా అలరించాయి. పోటీలలో వివిధ పాఠశాలల నుండి,220 మంది బాల బాలికలు పాల్గొ న్నారు. డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమాన్ని, గుర్రం రాఘవ రావు నిర్వహించగా, భాను కుమారి, రూపా దేవి, నవాజ్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవ హరించారు. డ్యాన్స్ పోటీలలో విజేతలకు, సభ్యులు ప్రోత్సా హక నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వర రావు, వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, దోగు పర్తి వెంకట సురేష్, డా. ఐ. బాబూరావు, గుర్రం రాఘవరా వు, చీరాల కృష్ణమూర్తి, బత్తు ల బ్రహ్మారెడ్డి, మామిడాల శ్రీని వాసరావు, జి.వై.ప్రసాద్, టి. లక్ష్మీ ప్రతాప్, కె.ఆంజనేయు లు, జాలాది కృష్ణ, చుక్కా శ్రీని వాసరావు, సుభాషిణి, విద్యా ర్థులు, తల్లి దండ్రులు పాల్గొ న్నారు.

## బోనేని వెంకటేశ్వర్లు ను సన్మానించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 3**

కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ వచ్చారు. వారి సేవలను గుర్తించిన హైదరాబాద్ యూనివర్సిటీ ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సెప్టెంబర్ 30 వ తేదీన డాక్టరేట్ ను అందించారు. ఈ సందర్భంగా గిద్దలూరు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బోనేని వెంకటేశ్వర్లు కు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశోక్రెడ్డి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవల అందించి నేడు డాక్టరేట్ పొందటం చాలా సంతోషకరమైన విషయం అని మరెన్నో సేవా కార్యక్రమాలతో ఉన్నత శిఖరాలను అందుకోవాలని, వారికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గిద్దలూరు పట్టణ టీడీపీ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గోన్నారు.

## నారా లోకేష్ అమెరికా పర్యటన పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ స్వర్గధామంగా మారిందన్న సలగలరాజశేఖర్ బాబు

**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ బాపట్లనవంబర్ 3**

బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారితప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిలో పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి పెట్టుబడిదారుల్లో నూతనోత్సాహం నింపుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి వారం రోజుల పాటు యువనేత లోకేష్ చేపట్టిన అమెరికా పర్యటన నిదర్శనం అన్నారు. గతనెల 25వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ వారంరోజులపాటు 100మందికి పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వాన రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలుచేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించి,



రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల పాలనలో విధ్వంసమే ఎజెండాగా సాగింది. పరిశ్రమలకు ప్రోత్సాహకాల స్థానంలో కమీషన్ల కోసం వేధించారు. వైసిపి ప్రభుత్వ అరాచకాన్ని భరించలేక 2014-19 నడుమ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్య మంత్రి చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి పరిశ్రమదారుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి భరోసా కల్పించడం ద్వారా తిరిగి రాష్ట్రానికి రప్పించే గురుతర బాధ్యతను మంత్రి నారా లోకేష్ తలపెట్టారన్నారు. రానున్న రోజుల్లో పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత సులేమాన్ టీం

### మొదటి బహుమతి లక్ష నగదుఅందజేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**బేస్తవారిపేట, పెన్ పవర్ నవంబర్ 3**

బేస్తవారిపేటలో రాష్ట్రస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ను హరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత సూరం హరినాధ రెడ్డి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మొదటి విజేతగా నిలిచిన సులేమాన్ టీం సభ్యులకు మొదటి బహుమతి లక్ష రూపాయల నగదు బహుమతిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటును సమంగా తీసుకోవాలని క్రికెట్ టీం సభ్యులకు సూచించారు. క్రీడల స్ఫూర్తిని పెంపొందించేందుకు హరి ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం తీసుకున్న స్ఫూర్తి అభినందనీయమని కొనియాడారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో లక్ష రూపాయలు మొదటి బహుమతి, 50,000 ద్వితీయ బహుమతి, 30000 తృతీయ బహుమతిని హరి ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో ద్వితీయ ద్వితీయ బహుమతులను అశోక్ రెడ్డి అందజేశారు . ఈ టోర్నమెంట్లో పలు జిల్లాలకు చెందిన 28 టీములు పాల్గొన్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఆదిత్య తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్గనైజర్ హరినాథ్ రెడ్డి, బేస్తవారిపేట టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ సభ్యులు ముప్పూరి రాము, పలువురు టిడిపి కార్యకర్తలు అభిమానులతో పాటుహరినాథ్ రెడ్డి, క్రీడాకారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు....

### సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర ...

**సింగరాయకొండ, పెన్ పవర్ నవంబర్ 3**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నూతన విధానానికి సింగరాయకొండ పరిధిలో ఎవరయినా, అక్రమ మద్యం, బెల్ట్ షాపులు నిర్వహించినా క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై బి మహేంద్ర హెచ్చరించారు. ఆమేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం చేపట్టిన పారదర్శక మద్యం విధానం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించక తప్పదు అన్నారు. ప్రభుత్వం నిర్వహించిన వేలం లో మద్యం దుకాణాలు పొందిన వారు వారి పరిధిలో వారు తప్పక నిబంధనలు పాటించాలని నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తే అక్రమ ఎక్సైజ్ చట్టం తో పాటు నూతన క్రిమినల్ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని ఎస్సై తెలిపారు . ఎవరయినా బెల్ట్ షాపులు నిర్వహించినా అక్రమ మద్యం చెలామణి చేసినా వారి పై క్రిమినల్ చర్యలు ఉంటాయని ఎస్సై తెలిపారు . గ్రామాల లో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా, అక్రమ మద్యం నిల్వలు ఉంచి లావాదేవీలు చేస్తున్నా ప్రజలు పోలీసులు కి సమాచారం ఇవ్వాలని అక్రమ మద్యం చెలామణి అరికట్టేందుకు సహకరించాలని ప్రజలను పోలీస్ లు కోరారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో నిఘా ముమ్మరం చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారం కూడా అవసరం అని దాన్ని గుర్తు పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన చీరాల సందీప్ స్కూల్ విద్యార్థులు

### విద్యలోనే కాదు, యుద్ధకళ లలోనూ నైపుణ్యాన్ని చాటిన సందీప్ స్కూల్ విద్యార్థులు

**చీరాల, నవంబర్ 03,పెన్ పవర్**

విద్యలోనే కాదు.. అన్ని రంగాలలో మాకు మేమే సాటి.., అని చాటి చెప్పేలా, ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలి తాలతో, ప్రత్యేక గుర్తింపు పొం దిన, చీరాల సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, జాతీయ స్థాయి కరాటే పోటీల లో విశేష ప్రతిభ కనబరిచి, చీ రాల కీర్తి పతాకను జాతీయ స్థాయిలో ఎగరవేశారు. జె కె గో జుర్యు కరాటే వారి ఆధ్వర్యం లో, విజయవాడలోని చెన్నుపా టి రామకోటయ్య ఇండోర్ స్టేడి యంలో, జరిగిన 23 వ నేషన ల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో, సందీప్ ఇంగ్లీష్ మీ డియం స్కూల్ విద్యార్థులు, విశేష ప్రతిభ కనబరిచి, యుద్ధ కళలలో తమ సత్తా చాటారు. చీరాల పేరుప్రతిష్టలను, జాతీ యస్థాయిలో మార్మోగించారు. సీనియర్ కటా విభాగంలో,షేక్ ముస్తకీమ్ మొదటి స్థానాన్ని, పి.భార్గవ్ రెండవ స్థానాన్ని కై వసం చేసుకున్నారు. జూనియ ర్ కటా విభాగంలో,షేక్ అబ్దుల్ కలాం మొదటి స్థానాన్ని కైవ సం చేసుకున్నాడు. ఈ పోటీల లో,వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థు లు పాల్గొన్నారు. జాతీయ స్థా యిలో సత్తా చాటిన విద్యార్థు లను అభినందించి, సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్య వస్థాపక అధ్యక్షులు డాక్టర్ తుళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ, నేటి




తరం విద్యార్థినీ, విద్యార్థులు శరీర ధారుఢ్యాన్ని పెంపొందించే, యుద్ధ కళల యందు తప్పనిసరిగా శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి.లావణ్య, అనంతలక్ష్మి, ఉపాధ్యాయు లు, విజేతలను, కరాటే టీచర్ ఎన్.శివప్రసాద్ ను ప్రశంసించా రు.జపాన్ కరాటే అసోసియేష న్ ఏపీ అండ్ టిఎస్ చీఫ్ ఇం చార్జ్ రాపోలు సుదర్శన్, విజే తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పట్ట బద్రుల ఓట్లు నమోదు చేసుకున్న ఆర్టీసీ ఉద్యోగులు...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03**

ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆర్టీసీ ఎంప్లాయిస్ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం లో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరీముల్లా . చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు . చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమల రవి లకు. ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల యొక్క ఓటరు అర్హత పత్రాలను అందజేసిన ఆర్టీసీ రాములు నాయక్. డిపో సెక్రటరీ అద్దంకి.వరప్రసాద్ జాయింట్ సెక్రెటరీ ఎం. సుబ్బారావు ,షేక్ అజహరుద్దీన్,మొదలగువారు పాల్గొన్నారు.

## సాలిపేట నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

### పోర్టు నిర్వాసితుల సంక్షేమ సంఘం డిమాండ్





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 03**

రామాయపట్నం పోర్టు పరిధిలోని సాలిపేట బీసీ కాలనీ వాసులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని రామాయపట్నం పోర్టు నిర్వాసితుల సంక్షేమ సంఘం కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాలిపేట గ్రామంలో స్థానిక నాయకులు అట్లకోటయ్య అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాలిపేట పంచాయతీలోని, కర్లపాలెం, సాలిపేట ఎస్టీ కాలనీ, సాలిపేట బీసీ కాలనీలను పోర్టు కోసం సర్వే చేశారని, కర్లపాలెం, సాలిపేట ఎస్టీ కాలనీలకు ఇండ్ల ప్యాకేజీ ఇచ్చారు. సర్వే చేసినప్పుడు కూడా బీసీలకు మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే బీసీ కాలనీ ని కూడా ఎఫెక్ట్ గ్రామం కింద మంజూరు చేసి ఇండ్ల ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా భూములు పరిశ్రమల కోసం తీసుకుంటున్నారు, మా చుట్టుపక్కల గ్రామాల భూములు కూడా పరిశ్రమల కోసం తీసుకుంటున్నారు, భూములు లేకుండా ఇక్కడ మేము నివాసం ఉండవలన మాకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ట్రాక్ చేస్తున్నారు. దీనివలన మాకు పెద్ద వాహనాలు రాత్రింబవళ్లు తిరుగుతున్నాయి. మా పిల్లలు స్కూళ్లకు వెళ్లే సందర్భంలో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది. 55 ఎకరాలు పంట పండే నీటి కుంటను మా అనుమతి లేకుండానే పూడ్చివేశారు. దీనివలన 55 ఎకరాలు పంటలు పండకుండా బీడు భూములుగా మారిపోయాయి. పోర్టు నిర్మాణం వలన, దుమ్ము ధూళి శబ్ద కాలుష్యం ఏర్పడి, మేము రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నాము. కావున మా కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఇండ్ల ప్యాకేజీ మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాలిపేట గ్రామస్తులు సన్నిబోయిన రామ్మోహన్, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, సన్నె బోయిన శ్రీరామ్మూర్తి, బందారు రామారావు, రామ్మోహన్ రావు, కోమరిక కోటయ్య, చల్లా వేణు స్వామి, మునగాల మాధవ్, సుధాకర్ , రవి , వాసుదేవరావు, రమేష్, బాలాజీ, కృష్ణ ఉదయ భాస్కర్ వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు మండల యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య

**గిద్దలూరు పెన్ పవర్ నవంబరు 3**

గిద్దలూరు మండ లం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ రెడ్డి హాజరై నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈ. రమణారెడ్డి, అధ్యక్షులుగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈ. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వి. సుబ్బరాయుడు, సహాధ్యక్షులుగా సయ్యద్ ఖాదర్, సహాధ్యక్షురాలుగా బి. అనురాధ తదితరులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి, సంఘం అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులం కృషి చేస్తామని తెలియజేశారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.




## తెలుగుదేశంలో సభ్యులుగా చేరడంలో గర్వపడుతున్నారు

### ఇందిరానగర్‌లో వలి బ్రదర్స్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 3**

నేడు రాష్ట్రంలో అనేక పార్టీలు పుట్టుకొస్తున్నాయి కనుమరుగవతున్నాయని, శ్రామికుల చెమట నుండి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొసం పుట్టిన తెలుగుదేశం పార్టిలో సభ్యులుగా ఉన్నందుకు ప్రతి ఒక్కరుధ గర్వపడుతున్నారని తెలుగుయువత నాయకులు బూత్ ఇంచార్జి షేక్ వలి,ఖాసింలు అన్నారు.ఆదివారం స్దానిక ఇందిరా నగర్ లో తెలుగుదేశం పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలుగుదేశం పార్టిలో సభ్యత్వం పొందడం అంటే జీవన విధానంలో ఓ బరోసా అని,ప్రతి ఓక్కరి జేబులో ఏటిఎమ్ ,క్రెడిట్ కార్డు ఎలాఉంటుందొ తెలుగుదేశం పార్టిసభ్యత్వం కార్డు ఎలా ఉంటుందో అంతటి బద్రత ఉంటుందనిఅన్నారు.నియోజ.వర్గ ఇన్ చార్జి ఆదేశాల మేరకు తాము పార్టి కార్యక్రమాలు చేపడుతున్నామని, చంద్రన్న ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గోన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు...

## సత్ఫలితాలు ఇచ్చిన రూరల్ సీఐ సుబ్బానాయుడు సంకల్పం -ప్రయాణికులకు నిత్యం అవగాహన.. విస్తృత తనిఖీలు










**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03 :**
చిత్తశుద్ధితో చేసే ఏ పనియైనా సత్ఫలితాలిస్తుంది. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఓ యువ పోలీసు అధికారి చలించి పోయాడు. తల్లులను కోల్పయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లులు, భార్యను కోల్పోయిన భర్త, భర్తను కోల్పోయిన భార్య, కుటుంబాలకు కుటుంబాలే విచ్ఛిన్నం అవడాన్ని గమనించాడు. కన్ను తెరిస్తే జననం.. కన్ను మూస్తే మరణం... ఇలా రెప్పపాటులో సంబవిస్తున్న రోడ్డు ప్రమాదాలకు కొంతమేరనైనా పుల్‌స్టాఫ్ పెట్టాలన్న చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బానాయుడి.

**సంకల్పం సత్ఫలితాలిస్తుంది...:** ఒక చోట రక్త చారికలు ఆరక ముందే మరో ప్రాంతంలో నిత్యం ఏదో ఒకచోట రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పరిధిలో చిలకలూరిపేట మండలం, నాదెండ్ల, యడ్లపాడు ప్రాంతాల్లో అత్యధికంగా విస్తరించిన జాతీయ రహదారిలోనూ, రాష్ట్రీయ రహదారుల్లోనూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. రహదారులు ప్రయాణికుల పాలిట మృత్యు రహదారిగా మారాయి.. ప్రతి ప్రమాదం పెను విషాదాన్ని నింపుతుంది. అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతుండగా, అనేక క్షతగాత్రులుగా మారి జీవన పోరాటం చేస్తున్నారు. చేతులు కాలక ఆకులు పట్టుకుంటే లాభం లేదు. ప్రమాదాలు సంబవించకుండా చర్యలు తీసుకోవాల్సిందే. ఈ దిశగానే రూరల్ సీఐ సుబ్బానాయుడు ఆధ్వర్యంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.

**రోడ్డు ప్రమాదాలపై సీఐ అధ్యయనం..:** విధుల్లో చేరిన వెంటనే రోడ్డు ప్రమాదాలపై రూరల్ సీఐ సుబ్బానాయుడు విస్తృతంగా పర్యటించారు. గతంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎస్ ఐగా పనిచేసిన అనుభవం కూడా ఇందుకు పనికి వచ్చింది. ఏ ప్రాంతాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో అధ్యయనం చేశారు. ఈ దిశగా చర్యలకు ఉపక్రమించారు. ప్రమాదాలు అత్యధికంగా చోటు చేసుకుంటున్న ప్రాంతాలలో పరిశీలించారు. ఇందుకు గల కారణాలను సోధించారు. ప్రమాదాల సంఖ్య తగ్గించటానికి ప్రత్యేక చర్యలకు ఉపక్రమించారు. రూరల్ సర్కిల్ పరిధిలో బోయపాలెం, తిమ్మాపురం, చిలకలూరిపేట మండలం కోమటినేని వారిపాలెం తదితర ప్రాంతాల్లో ప్రయాణికులకు అవగాహన కోసం బోర్డులను ఏర్పాటు చేయించారు.

**రోడ్డు భద్రతపై నిత్యం అవగాహన..**
రోడ్డు భద్రతా అనేది ఒక్క రోజుతోనో,.. వారోత్సవాలతోనే తీరిది కాదు. నిత్యం ఉండాల్సిందే. ఈ దిశగానే రూరల్ సీఐ సుబ్బానాయుడు తన పరిధిలోని పోలీసు సిబ్బందితోనే సమావేశాలు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తానూ, తనతో పాటు మూడు మండలాల ఎస్ ఐలు సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. . ప్రమాదాలు ఎక్కువుగా మద్యం మత్తులో జరుగుతుండటంతో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు . జరిమానాలను సైతం విధిస్తున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ముందే చెప్పుకున్నట్లు చిత్తశుద్ధితో చేసే ఏ పనైనా సత్ఫలితాలు ఇస్తుంది. ఇప్పుడు ఇదే జరుగుతుంది. గతంతో పోల్చి చూస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గింది.

### వైకాపా నేతలు ఇకనైనా

# కళ్లకు గంతలు విప్పుకోవాలి

## తూబాడు, జంగాలపల్లిలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03:**
వైకాపా నేతలు వారి కళ్లకు కట్టుకున్న నీలి గంతలు విప్పుకుంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృ ద్ధి, సంక్షేమాలు కనిపిస్తాయని చురకలు వేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జగన్, సజ్జల నుంచి చాలామంది వైకాపా నేతలు పదేపదే తమకి అలవాటైన తప్పుడు ప్రచారాలతోనే నెట్టుకురావాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం జంగాలపల్లి, తూబాడులో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. తూబాడులో రూ.15 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి, జంగాలపల్లిలో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో రూ.4,500 కోట్లతో 30వేలకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నా వారి కంటికి అభివృద్ధి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పైగా ఇంకా వైకాపా హయాంలోనే ఉన్నామనుకుని నేరాలు, అరాచకాలంటూ పెడబొబ్బలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . పల్లెపండుగ, మరోవైపు రోడ్లపై గుంతలు పూడ్చడం వంటి కార్యక్రమాల ద్వారా సంక్రా ంతి నాటికి రాష్ట్రం రూపురేఖలు మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారన్నారు. కళ్లుండి అవి చూడలేని వైకాపా నేతలందరు ఇకనైనా తీరు మార్చుకోవాలని, లేదంటే ప్రజలే వారిని గ్రామాల్లో తిరగనివ్వని, తరిమికొట్టే రోజు లు త్వరలోనే వస్తాయన్నారు.



## సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే

## టాప్ టెన్‌లో చిలకలూరిపేట నిలపాలి... ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03**
టీడీపి సభ్యత్వ నమోదులో ,రాష్ట్రంలోనే టాప్ టెన్ లో ఉంచాలన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు కృషి చేయావలసిన అవసరం ఉందని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు అన్నారు. ఆదివారం నాడు స్థానిక ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమం, పట్ట బద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం పై మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నెల్లూరి సదాశివరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా లు పాల్గొని టీడీపీ సభ్యత్వ నమోదు , ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పై క్లస్టర్ ఇంచార్జిలు ,ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా సదాశివ రావు, షేక్ కరీముల్లా లు మాట్లాడుతూ, తెలుగువాడి ఆత్మగౌరవం కోసం, స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ, ముఖ్యమంత్రి, పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత,మంత్రి నారా లోకేష్ సారథ్యంలో, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా, చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనాలంటే, పార్టీ సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మరణిస్తే, వారి కుటుంబాలకు అందించే భీమా పరిహారాన్ని రూ.2 లక్షల నుండి, రూ.5 లక్షలకు, పెంచడం జరిగిందని తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలో 32 వార్డులు ఉన్నాయని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం, పార్టీ నుంచి 15%-20% మంది క్రియాశీలక సభ్యులువస్తారన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు వారితో కలిసి, రాబోయే 45 రోజుల్లో,చిలకలూరిపేట నియోజక వర్గంలో, రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయించి, చిలకలూరిపేట నియోజకవర్గాన్ని, రాష్ట్రంలోనే టాప్ టెన్ లో నిలపాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన పిలుపు మేరకు.ముున్ముందు తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, ఉద్యమంలా చేపట్టి, ప్రతి కుటుంబాన్ని, తెలుగుదేశం పార్టీ కుటుంబంలో సభ్యుడిగా, చేర్పించవలసిన ఆవసఖ్యత ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్ , మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ఎస్ఎస్ సుభాని,టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమూల రవి, క్లస్టర్ ఇన్చార్జిలు ముల్లా కరిముల్లా, కందుల రమణ, మద్దిబోయిన శివ, మారేళ్ల అప్పారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తదితర ఐటీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

## యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో వక్తలు























**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో కందుకూరు, వలేటివారిపాలెం, పొన్నలూరు మండల శాఖల నూతన కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రారంభ సమావేశానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కేశవరాజు, నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి తరం ముఖ్యంగా ఈ ప్రాంతాలలో దాచురి రామిరెడ్డి, మక్కెన కోటయ్య చేసిన త్యాగాల ఫలితంగా మనం మంచి సౌకర్యాలు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు అధ్యయనాన్ని పెంచుకొని ప్రభుత్వ ప్రజా విద్యారంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆనాటి అనివార్య పరిస్థితుల కారణంగా 1974 ఆగస్టు 10 ఆవిర్భవించిందని అన్నారు. అప్పటినుండి స్వతంత్రంగా ఉమ్మడిగా అనేక పోరాటాలు చేసి



అనేక విజయాల సాధించిందని అన్నారు. రీ గ్రూపింగ్ స్కేల్ స్పెషల్ టీచర్లకు అన్ని సౌకర్యాలు నేషనల్ ఇంక్రిమెంట్లు అప్రెంటిస్ విధానం రద్దు కౌన్సిలింగ్ విధానం మొదలగు నవి సాధించినట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు కేశవరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాచురి రామిరెడ్డి, మత్తిన కోటయ్య ఉద్యమ ప్రారంభకులని ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా వారు త్యాగాలను మననం చేసుకోవాలని వారి స్ఫూర్తితో ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ విద్యారంగా సమస్య పరిష్కరించుకోవాలని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలను ఉత్తమ ఉపాధ్యాయులను ఆయా మండల శాఖలు ఘనంగా సన్మానించారు. అనంతరం కందుకూరు, వలేటివారిపాలెం, పొన్నలూరు మండలాల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరావు, ముప్పరాజు కోటేశ్వరరావు, జి. సతీష్, మండలాల అధ్యక్ష కార్యదర్శులు రహంతుల్లా, మన్నం మాధవరావు, హనుమంతరావు, గొట్టిపాటి మాధవరావు, మక్కెన రమేష్ బాబు, సూర్యనారాయణ, జాలయ్య, ప్రాంతీయ మండలాల కార్యకర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలకు వేమిరెడ్డి దంపతుల ఆత్మీయ ఆతిథ్యం





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు నవంబర్ 3:**

జిల్లా రివ్యూ కమిటి సమావేశంలో పాల్గొనేందుకై తొలిసారిగా నెల్లూరు నగరానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎన్ ఎం డి ఫారూఖ్ కి వేమిరెడ్డి దంపతులు ఆత్మీయ ఆతిధ్యం యిచ్చారు. ఇన్చార్జ్ మంత్రి ఎన్ ఎం డి ఫారూఖ్ తో పాటు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణతో పాటు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు వేమిరెడ్డి నివాసానికి విచ్చేసారు. భోజన అనంతరం ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ నియోజకవర్గాలలో సమస్యలను మంత్రుల దృష్టికి తెచ్చారు. సౌహార్ద పూరిత వాతావరణంలో జరిగిన ఆత్మీయ చర్చల్లో పార్టీకి సంబంధించిన విషయాలతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లె పండుగ పేరిట పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేలు మంత్రులకు వివరించారు. సావధానంగా విన్న మంత్రులు బడ్జెట్ సమావేశాల అనంతరం అభివృద్ధి పనులకు నిధుల అందచేసేందుకు కృషి చేస్తామన్నారు..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయటానికి సహకరించండి

*తహశీల్దార్ బి.రామకృష్ణ*

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 3:** ఈనెల ఆరో తేదీతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ పూర్తికావస్తుండడంతో మండలంలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు వెంటనే తమ పరిధిలో ఫారం 19 ని వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హత గల ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేయవలెనని తహశీల్దార్ బి.రామకృష్ణ తెలిపారు.ఎవరైనా స్కూల్ అసిస్టెంట్ ప్రభుత్వ పాఠశాలలో డిగ్రీ,బిఈడి అర్హత కలిగిన వారు కనీసం మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు.మరియు ఆర్డినరీ రెసిడెన్స్ అయి ఉండి భారతీయ పౌరుడై ఉండాలన్నారు.అలాగే కళాశాల అధ్యాపకులు యూనివర్సిటీ ప్రొఫెసర్లు మరియు మూడు సంవత్సరాల పాటు పని చేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు ఫారం 19 లో ఓటు నమోదు చేసి ప్రజాస్వామ్య ఓటరు ప్రక్రియను విజయవంతం చేయడంలో విద్యావంతులుగా కనీస బాధ్యతను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## గూడెం కాలనీలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీటీసీ నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే విధి పంచాయతీలో గూడెం కాలనీలో సుమారు 50 మీటర్ల సిసి రోడ్డు పనులను స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణి కొబ్బరికాయ కొట్టి గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి వడివడిగా అడుగులు వేస్తుందని సిసి రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు విశేష కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టటం శుభపరిణామం అని అన్నారు.అలాగే పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేస్తామని, ఆవిడ మార్గదర్శకంలో పనిచేస్తామని నాగమణి మీడియాకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగమణితోపాటు కాలనీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అల్లూరి జిల్లాకు నిధులు కేటాయించాలి

- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం బాధాకరం
- పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,పెన్ పవర్, నవంబర్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లాకు అభివృద్ధికి పనుల కోసం నిధులు కేటాయించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో అరుకు ఎంపీ డాక్టర్ తనూజ రాణి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే అన్ని ప్రాంతాలను ఒకేలా చూడాలి కానీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రాంతాలకు కులాలకు పార్టీలకు అతీతంగా అందరికీ ఒకేలా చూసి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిందని,కానీ నేటి కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంత ప్రజలపై కక్ష కట్టారని అన్నారు. జిల్లాకు నిధులు కేటాయించకపోవడంపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని గిరిజనుల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదా!నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యానికి గల కారణం ఏమిటో కూటమి ప్రభుత్వం చెప్పాలని అన్నారు. తక్షణమే రోడ్డు మంచినీరు సౌకర్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతం మైదాన ప్రాంతంతో పోలిస్తే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు అందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారే ఉండటంతో ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఇవ్వకుంటే అధికారులను నిలదీయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పరిపాలన గురించి నిలదీయాలని,ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని , నాయకులు ప్రజలకు తోడుగా నిలబడాలని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయటంలో విఫలం అవుతున్నారని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని నాయకులందరూ పార్టీకి కట్టుబడి ఉంటూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు అండగా అమ్మ వాసవి సేవా సంఘం......

అమ్మ వాసవి సేవా సంఘం ఉపాధ్యక్షులు పేరూరి రాయుడు....







**నాతవరం పెన్ పవర్ (నవంబర్ 03):** నిరుపేదలైన,విద్యార్థులకు, వృద్ధులకు,వితంతువులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అమ్మ వాసవి సేవా సంఘం ఉపాధ్యక్షులు పేరూరి రాయుడు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన నాతవరంలో అమ్మ వాసవీ సేవా సంఘం అధ్యక్షురాలు ఇటంశెట్టి అక్కియ్యమ్మ ఆధ్వర్యంలో సుమారు 45 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,టీ షర్ట్స్ ,50 మంది వృద్ధులకు,వితంతువులకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పేరూరి రాయుడు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ అమ్మ వాసవీ సేవా సంఘం వారు 2009 నుంచి సేవ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పరంగా తమ వంతు సహాయ సహకారాలు చేస్తామని చెప్పారు. అనంతరం వచ్చిన పేదలకు అన్నదాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం,బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో త్రిశూల పర్వతంపై అఖండ జ్యోతి

- కార్తీకపౌర్ణమి నాటికి ఏర్పాట్లు



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 03) :** అనకాపల్లిజిల్లా, నర్సీపట్నం శివారు బలిఘట్టం త్రిశూల పర్వతంపై కృత్తిక అఖండ జ్యోతి ఏర్పాటుకు ఉత్సవకమిటీ సన్నాహకాలు చేస్తుంది. ఈనెల 15 న కార్తీక పౌర్ణమి పర్వదినాన ఈ మహత్కార్యానికి కమిటీ శ్రీకారం చుట్టనుంది. తొలిసారి ఈ అఖండ జ్యోతి కార్యక్రమాన్ని తలపెట్టిన ఉత్సవ కమిటీ, అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తుంది. బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న త్రిశూల పర్వతంపై ఇప్పటికే ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మహత్కార్యంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ భావిస్తుంది. వత్తులు గాని, నెయ్యి రూపంలో గానీ తమ సహాయ సహకారాలు అందించాలని కమిటీసభ్యులు కోరుతున్నారు. అఖండ జ్యోతి కార్యక్రమాన్ని వీక్షించేలా త్రిశూల పర్వత పరిసర ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి ప్రయత్నం విజయవంతం చేయాలని, ప్రజలందరూ బాగస్వాములు కావాలని కమిటీసభ్యులు కోరుతున్నారు.

# కార్తీక మాసంతో పలు ఆలయాలకు విద్యుత్ కాంతులు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబరు 3:** కార్తీక మాసం సందర్భంగా పలు ఆలయాలు కాంతులతో ప్రకాశిస్తూన్నాయి.మొదటి సోమవారం సందర్భంగా పలు ఆలయాలలో భక్తులు సౌకర్యార్థం పలు ఏర్పాట్లను చేశారు. ప్రత్యేక పూజలు దీపారాధన సమయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాలంటీర్ లను ఏర్పాటు చేస్తున్నమని, వేకువ జాము నుండి భక్తులు దేవాలయాలకు చేరుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తున్నామని వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని ఉమా రామలింగేశ్వర జ్యోతిర్లింగ ఆలయ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు తెలియజేశారు

# శ్రీరాముడు గుడి భూమిని అమ్మినవారిని



- కఠినంగా శిక్షించాలి



**భీమిలి/మధురవాడ, పెన్ పవర్ నవంబరు 3:** కొమ్మాది సర్వే నెం 84 లో 31 సెంట్లు శ్రీరాముని దేవాలయం భూమిని దొంగ పత్రాలు సృష్టించి అమ్మినవారిని గుర్తించి కఠినంగా శిక్షంచి ఆ భూమిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం అన్యాక్రాతమైన ఆ భూమిలో సిపిఐ, సిపిఎం నాయకులు కొమ్మాది గ్రామస్తులతో కలిసి నిరసన నిర్వహించారు.

ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ఈ భూమిని రెవిన్యూ రికార్డులలో శ్రీరాముని దేవాలయం భూమి అని స్పష్టంగా ఉన్నదని గత నెల 26 న, పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం 7762, 7764 /2004 రుగా ఒక్కొక్క దస్తావేజు 750 గజాలు చొప్పున రెండు దస్తావేజులు దొంగ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారని, మధురవాడలో సబ్ రిజిస్టార్ కార్యాలయం ఉండగా పెదగంట్యాడలో చేయించవలసిన పని ఏముందని దీని వలనే అర్థం అవుతున్నదని ఇది దొంగ పని అని, ఇందులో పాత మధురవాడ మెట్ట డోర్ నెం 3-44/41 నివాసి పోతిన లేటు అప్పారావు కుమారుడు పోతిన అప్పారావు ఉరఫ్ బుగ్గల మునసీబు మనవడు సాక్షి సంతకం కూడా ఉన్నదని అతనికి విచారిస్తే అన్ని విషయాలు బయటడతాయని పైడిరాజు తెలిపారు. ఈ విషయం భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు దృష్టికి వెళ్లిందని విచారణ చేసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించినట్లు పత్రికలలో వచ్చిందని సిపిఐ తరుపున కూడా ఎం ఎల్ ఏ గారికి, రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసి ఈ భూమిని కాపాడాలని కోరుతామని పైడిరాజు తెలిపారు.

సిపిఐ, సిపిఎం ఏరియా కార్యదర్సులు వి సత్యనారాయణ, డి అప్పలరాజు లు మాట్లాడుతూ గ్రామస్తులు సహాయం లేకుండా ఇటువంటి అన్యాక్రాంతాలు జరగడానికి అవకాశం ఉండదని ఇందులో స్థానికులు ప్రమేయం కూడా ఉంటున్నట్లు వినిపిస్తున్నదని విచారణ చేసి ఈ భూమిని కాపాడాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు ఎం డి బేగం, కె కుమార్, ఎం ఎస్ పాత్రుడు, కె చిన్న, సిపిఎం నాయకుడు సియ్యాద్రి పైడితల్లి, కొమ్మాది గ్రామ టీడీపీ నాయకులు న్యాయవాది గొలగాని సన్యాసిరావు, వైసీపీ నాయకులు సియ్యాద్రి కనకరాజు గ్రామానికి చెందిన టీడీపీ, వైసీపీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ అరిసెల సీతమ్మ

చెరువుపాకలు లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.5లక్షలతో పనులు ప్రారంభం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 03.** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ. మండలంలో గల కిలగాడ పంచాయతీ, చెరువుపాకలు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ కూడ శివశంకర్ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ సీతమ్మ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి అరిసెల సీతమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో సిసి రోడ్డు కావాలని ప్రజలు తమ దృష్టికి తీసుకురావడంతో వీధులలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సిసి రోడ్డు నిర్మాణంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని గుత్తేదారునికి కు ఆమె సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గ్రామాలో నెలకొన్న సమస్యల పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వంతాల కృష్ణారావు, వైయస్సార్సీపి నేతలు జయదేవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డి పి ఎస్ కేసుల పైనే పోలీసులు ప్రధాన దృష్టి......





- బెల్ట్ షాపులు రన్ చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు.....
- డివిజన్లో ఎన్ డి పి ఎస్ కు సంబంధించే ఎక్కువ కేసులు నమోదు.....
- నర్సీపట్నం డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్

**నాతవరం పెన్ పవర్ (నవంబర్ 03):** నర్సీపట్నం నియోజకవర్గమునకు సంబంధించి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ కేసులు మీదే ప్రధాన దృష్టి సారించడం జరుగుతుందని నర్సీపట్నం డీఎస్పీ జిఆర్ఆర్.మోహన్ అన్నారు. ఆదివారం నాతవరం లో వార్షిక తనిఖీల్లో భాగంగా నాతవరం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ముందుగా తనిఖీల్లో భాగంగా స్టేషన్ రికార్డులు,కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రంపాలెం వద్ద ఎన్ డి పి ఎస్ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.నాతవరం పోలీస్ స్టేషన్ కి సంబంధించి గత సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు 22 మంది అప్స్కాండ్ ఎన్ డి పి ఎస్ కేసులకు సంబంధించి ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు.నర్సీపట్నం సబ్ డివిజన్ సంబంధించి ఎక్కువ కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఎన్ డి పి ఎస్ కేసులకు సంబంధించి ప్రజలు సహకరించాలని కోరారు. అంతేకాకుండా గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్థాలు గురించి,సైబర్ క్రైమ్ మీద అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఉండడమే కాకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరిస్తున్నారని తెలిపారు.గంజాయి,ఆన్లైన్ ప్రొడక్ట్స్ నేరాలకు సంబంధించి ప్రజలు సహకరించేటట్లుగా ఉండాలని ఆయన కోరారు. అంతేకాకుండా మీడియా, గంజాయి,ఆన్లైన్ ప్రొడక్ట్స్ నేరాలకు సంబంధించి సమాచారం ఇస్తే తక్షణమే వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యానికి సంబంధించి బెల్టు షాపులను రన్ చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎన్ డి పి ఎస్ కేసులకు సంబంధించి గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు స్నీపర్ డాగ్స్ ద్వారా ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నామని,అలాగే చెక్ పోస్ట్ వద్ద కూడా స్నీపర్ డాగ్స్ సహకారంతో కేసులు పట్టుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్. భీమరాజు పాల్గొన్నారు.



# పత్రికలో వచ్చిన వార్త వాస్తవం కాదు - తోట చంద్రరావు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 03.** తూర్పు నియోజకవర్గం 13వ వార్డు ధారపాలెం గ్రామంలో హెచ్చి లైన్ టవర్ లైన్ క్రింద ఉన్న భూమి గురించి వచ్చిన వార్తా కథనాన్ని ఖండిస్తూ తోట చంద్రరావు.దారపాలెం వద్ద గల తన సొంత స్థలం లో శనివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

ఒక దినపత్రికలో 2024 అక్టోబర్ 30వ తేదిన ధారపాలెం గ్రామంలో హై టెన్షన్ లైన్ టవర్ క్రింద ఉన్న భూమి గురించి వచ్చిన వార్తా కథనాన్ని నేను ఖండిస్తున్నానని,ఈ భూమి ముడసార్లోవ శివారు సర్వే నెంబరు 15/2, 15/3 కింద ఉంది, ఇది జిరాయితి భూమి అని. దీనిని నేను సన్యాసమ్మ మరియు ఆమె కుమారుడు సత్యారావు నుండి 1989 సంవత్సరంలో కొనుగోలు చేసానని 2001 సంవత్సరంలో వారి నుండి ఖరారు నామా అంగీకార ఒప్పుదల పత్రం పొందానని తెలిపారు.

దీనికి ముందు 1986 అక్టోబరు 29న దారపాలెం గ్రామంలోని సర్వే నెంబరు 14/4 (ప్రస్తుతం ఉన్న ఏసి 6.28 సెంట్లు) మరియు 15/1 (ప్రస్తుత ఏసి 0.52 సెంట్లు)లో నా దివంగత తల్లి రామయ్యమ్మ పేరు మీద దివంగత రౌతు అప్పయ్య కుమారులతో ఒప్పందం ద్వారా భూమిని కొనుగోలు చేశానని దివంగత రౌతు లక్ష్మయ్య, దివంగత రౌతు అప్పలస్వామి, ల సర్వే నెం 15/4 కింద కూడా భూమిని కొనుగోలు చేసానని,ఈ భూములన్నింటిని ఉపయోగించి బంగారుతల్లి నగర్ లేఅవుట్ను అభివృద్ధి చేసి పలువురికి ప్లాట్లు విక్రయించానన్నారు. అమ్ముడుపోని కొన్ని ప్లా తన కోసం ఉంచుకున్నాను. అవన్ని నాకు మరియు నా వారసులకు మాత్రమే చెందినవి. నా దగ్గర అవసరమైన అన్ని పత్రాలు ఉన్నాయన్నారు.

నా వృద్ధాప్యం కారణంగా, నేను నా ఆస్తులను రక్షించుకోలేకపోతున్నాను. ధారపాలెం గ్రామానికి చెందిన భూకబ్జాదారులు యర్రాజు వరహనరసింహం అలియాస్ వరం, రౌతు గురుమూర్తి, ఆల్లి వెంకటరామన్లు దీనిని సద్వినియోగం చేసుకుంటు మునుపటి భూ యజమానుల వారసులు డబ్బుపై అత్యాశతో ఉన్నారని ,భూ కబ్జాదారులు తమ ప్రయోజనాల కోసం దీనిని ఉపయోగించుకుంటున్నారు మరియు మోసపూరిత జి. పి.ఎ లను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారు. న్యాయపరంగా నేను ఈ అక్రమాలపై కోర్టు న్యాయస్థానాలలో ద్వారా పోరాడుతున్నాను అని తెలిపారు.

## 3నెలలు వేతనాలు చెల్లించకపోతే ఎలా బ్రతకాలి?

**ఒంటికాలిపై నిలబడి మున్సిపల్ క్లాప్ డ్రైవర్ల నిరసన**



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 3 :** మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని,కాకినాడ మున్సిపల్ డ్రైవర్లకు చెల్లించే వేతనాన్ని క్లాప్ డ్రైవర్లు కూడా చెల్లించాలని, 10 నెలల వేతనాల నుండి మినహాయించుకున్న మొత్తాన్ని పీఎఫ్ ఎకౌంటుకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ తడి పొడి చెత్త సేకరించే క్లాప్ డ్రైవర్ల సమ్మె 10వ రోజుకి చేరుకున్న సందర్భంగా ఏటిమొగ కేఎంసి వెహికల్ యాడ్ వద్ద ఒంటికాలిపై నిలబడి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా క్లాబ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆనంద్, భైరవస్వామి, ఇస్మాయిల్ మాట్లాడుతూ,బకాయి వేతనాల కోసం సమ్మె ప్రారంభించిన 10 రోజుల్లో కాకినాడ మున్సిపల్ కమిషనర్కి, జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మెల్యే కొండబాబుకి, స్వయంభూ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ కల్లూరి విజయ కుమార్లకు వినతిపత్రాలు సమర్పించి తమ సమస్యలు చెప్పుకున్నా నేటికి పరిష్కారం కాలేదని, నెలల తరబడి వేతన బకాయిలు పెడితే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు నుండి మినహాయించి 10 నెలల నుండి పీఎఫ్ సొమ్మును డిపార్ట్మెంట్ కి చెల్లించకుండా కాంట్రాక్టర్ వాడుకుంటుంటే జిల్లా అధికారులు చూస్తూ ఎలా ఉరుకున్నారని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేస్తుంటే, కాకినాడ మున్సిపాలిటీలో పనిచేసే కాంటాక్ట్ డ్రైవర్కి 24 వేలు చెల్లిస్తూ, తడి పొడి చెత్త సేకరించే క్లాప్ డ్రైవర్లకు 12 చెల్లించడం అన్యాయమన్నారు. తక్షణం 24వేలు వేతనం చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి పోరాడడం మినహా మరొక మార్గం లేదని, క్లాప్ డ్రైవర్ల పోరాటాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.కొండబాబు, ఎన్. కొండబాబు, వై.దుర్గాప్రసాద్, విజయ సాగర్, అరుణ్ కుమార్, కె.శివ తదితర క్లాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 3 :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పేరాబత్తుల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా గత మూడు రోజులుగా ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు.స్థానిక గంగరాజు నగర్ లో ఉన్న టిడిపి కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలనే ధ్యేయంగా దాసు కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కాకినాడ నలుమూలలలో ఉన్న గ్రాడ్యుయేట్లను గుర్తించి వారితో ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీతయ్య దొర వేపకాయల శీను గీసాల వెంకటేశ్వరరావు, యజ్జల బాబ్జి ,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెప్పుడు సిక్స్ కొడతారు బాబు..

- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం చంద్రబాబు ప్రకటన చేస్తారని ఉత్తరాంధ్ర ప్రజలు ఆశించారు.
- కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
- ప్రభుత్వ అసమర్ధతను పక్కదారి పట్టించే ప్రయత్నం సీఎం బాబు చేస్తున్నారు..
- రాష్ట్రంలో ఋషికొండ టూరిజం ప్రాజెక్టు లాంటి నిర్మాణాలు ఎక్కడా లేవు..
- రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి అద్భుత భవనాలు లేవు..
- శనివారం చంద్రబాబు షెడ్యూల్ లో కూడా ఏపీ టూరిజం బిల్డింగ్ అని షెడ్యూల్ విడుదల చేశారు..



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం నవంబ ర్ 03 :** చంద్రబాబు జీవితంలో ఎప్పుడైనా ఋషికొండ టూరిజం భవనాలు లాంటివి నిర్మించారా,రూ. 15 వందల కోట్లు పెట్టి చంద్రబాబు తాత్కాలిక సచివాలయం కట్టారు.వర్షం వస్తే మంత్రుల పేషి ల్లోకి వరద నీరు వస్తుంది.తాత్కాలిక సచివాల యం పేరుతో పెద్ద ఎత్తున దోచేశారు.ఋషికొండ నిర్మాణాలు అద్భుతంగా ఉన్నాయని సీ.ఎం చంద్రబాబు చెప్పారు.ఋషికొండ టూరిజం భవ నాలను మేమే ప్రారంభించాం.ప్రజలకు ఋషికొం డ భవనాలు చూపిస్తామని చంద్రబాబు అంటు న్నారు.అమరావతి తాత్కాలిక సచివాలయం కూడా చూపిస్తే ఎవరి నిర్మాణాలు గొప్పవో ప్రజలే నిర్ణయిస్తారు.ప్రభుత్వానికి అమరావతి తప్పితే వేరే ప్రాంతం అవసరం లేదు.ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత విశాఖే పెద్ద నగరం.అందుకే విశాఖను రాజధాని చెయ్యాల ని అనుకున్నాం.విశాఖ గ్రోత్ ఇంజెన్ గా ఉప యోగపడుతుంది.రాష్ట్రపతి, ప్రధాని వంటి పెద్దలు వచ్చినప్పుడు ఈ భవనాలు ఉపయోగ పడతాయి.స్టేట్ గెస్ట్ హౌస్ కట్టాలని మా ప్రభు త్వం భావిస్తే కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు.

ఋషికొండ భవనాలు దేనికి వాడుతారో చెప్పాలి.కేవలం ఋషికొండ భవనాలు మాత్రమే కాదు.. ఉద్దానం రీసెర్చ్ సెంటర, మెడికల్ కాలేజీలు, జి.ఎం.ఆర్.ఎయిర్ పోర్ట్ వంటివి కూడా ప్రజలకు చూపించాలి.పోలవరం నిర్మాణం ఎలా జరుగుతుందో చూపించడానికి రూ. 150 కోట్లు వృధా చేశారు.హైదరాబాద్ లోచంద్రబాబు, ఇళు ్ళ,ఫార్మ్ హౌస్ రెనోవ్యేషన్ కోసం కోట్లు ఖర్చు చేశారు.సూపర్ సిక్స్ అన్నారు ఒక రన్ కూడా తియ్యలేదు.గ్యాస్ ఇచ్చాం అంటున్నారు.. ముందు ప్రజలు డబ్బులు కడితే ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు.గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు.మద్యం ధరలు తగ్గింపు అని బోర్డులు పెట్టారు,నిత్యావసర ధరలు తగ్గిం చకుండా మద్యం ధరలు తగ్గించారు,తల్లికి వందనం లేదు,నాన్నకు ఫుల్లుగా ఇందనం ఇచ్చారు.స్టీల్ ప్లాంట్ ను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.ఋషికొండ భవనాలు ప్రభుత్వానివి.. ఎలా వాడాలో ఆలోచించండి.

గుర్ల డయేరియా బాధితులను చంద్రబాబు ఎందుకు పరామర్శించలేదు.ఆ కుటుంబాలను ఎందుకు పిలిచి మాట్లాడలేదు.గుంతలు సృష్టిం చి గుంతలు కప్పుతున్నారు.ఉన్న గుంతలను కప్పాలి.బాగున్న రోడ్లు తవ్వేసి కప్పేస్తున్నారు. లేని గోతులను సృష్టిస్తున్నారు.గుంతలు పూడ్చ డానికి ఇంత ప్రచారం దేనికి.చంద్రబాబు విజనరీ కాబట్టి,ఋషికొండ భవనాలు ఎలా వాడాలో ఆయనే ఆలోచించాలి, ఆర్సిలా మిట్టల్ పెట్టు బడులు పెట్టాలని మా ప్రభుత్వంలోనే నిర్ణయం జరిగింది. 2 నుంచి 3 వేల ఎకరాలు సముద్ర తీరంలో ఇస్తే పెట్టుబడులు పెడతామని మిట్టల్ నాడు చెప్పారు.జగన్ కూడా ల్యాండ్ పూలింగ్ కోసం ఆలోచించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఉన్న స్టీల్ ప్లాంట్ ను కాపాడాలి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపకపోతే మద్దతు ఉపశమహరించుకుంటాం అని కేంద్రాన్ని హెచ్చరించాలి. మన ఎం.పీ.ల మద్దతుపైనే కేంద్రం ఆధారపడి ఉంది. చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు. పోలవరం ఎత్తు తగ్గించినా చంద్రబాబు మాట్లాడటం లేదు. రాష్ట్రంలో మరి పార్టీ ప్రతిపక్షంలో లేదు. అన్ని పార్టీ లు ఆయనతో ఉన్నాయి.విశాఖ రైల్వే జోన్ కోసం భూములు మేమే కేటాయించాం. జనవరి లోనే భూమిని అప్పగించాం అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి ప్రజలకు సక్రమ పాలన అందించాలని డిమాండ్ చేశారు

# అంగ రంగ వైభవంగా 58 వార్డ్ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం





- ఎమ్మెల్యే , విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్
- స్థానిక వెస్ట్ ఇన్చార్జి అంగ ప్రశాంతి చేతుల మీదుగా ప్రారంభం
- భారీ బైక్ ర్యాలీ, భారీ గజమాల తో ఘన స్వాగ తం పలికిన జనసేన పార్టీ శ్రేణులు

**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 03 :** జనసేన పార్టీ అధ్యక్షులు, యువనేత ముప్పిన ధర్మేంద్ర ఆధ్వర్యంలో విశాఖ నగర జనసేన అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యు లు సి హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ మరియు పశ్చి మ నియోజకవర్గ సమన్వయకర్త ఏ.పీ.యు.ఎఫ్ ఐ డి సి డైరెక్టర్ చేతుల మీదుగా 58 వార్డ్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. సింధియా జంక్షన్ నుంచి భారీ బైక్ ర్యాలీతో పారిశ్రామిక ప్రాంత జనసైనికులు స్వాగతం పలికారు. అదే విధంగా భారీ గజమాలతో ఎమ్మెల్యే వంశీకృష్ణకి, ప్రశాం తికి 58వ వార్డు జనసేన పార్టీ శ్రేణులు ఆహ్వా నించారు. వంశీకృష్ణ మాట్లాడుతూ పార్టీ లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం వుంటుందని అన్నారు. ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులు సాధన కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, 59 వ వార్డు కార్పొరే టర్ పుర్రె సురేష్, 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు, జనసేన యువ నాయకులు సునీ ల్ , వీర మహిళలు, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# హాస్టల్స్ ను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి.

**మామిడి కుదురు పెన్ పవర్ నవంబర్3:** పి గన్నవరం నియోజవర్గం మామిడి కుదురు లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర బాలికల వసతి గృహమును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు హాస్టల్ బాలుర బాలికలను కలిసి పిల్లలకి అందే వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈరోజు పిల్లలతోటి కలిసి బాయ్స్ హాస్టల్లో భోజనం చేశారు, హాస్టల్లో ఎక్కడికి అక్కడ డ్రైనేజీలో వాటర్ నిలిచిపోయి మురికి నీరు అపరిశుభ్రంగా ఉందని వాటిని పట్టించుకునే నాధుడు లేదని చిట్టిబాబు అన్నారు. వెంటనే వార్డెనికి ఫోన్ చేసి మీరు ఎక్కడున్నారు అని వీళ్లకు సరిగ్గా వసతులు జరగటం లేదని పిల్లలకు పడే మూడు నెలలకు ఒకసారి డబ్బులు కూడా అందట్లేదని పిల్లలతినే ఆహారంలో క్వాలిటీ లేదని మీరు పిల్లలకు అందే సౌకర్యాలు విషయంలో సరిగ్గా చూడనీయడల కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయవలసి వస్తుందని వార్డెన్ తో అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, మండల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీ రామకృష్ణ, పిసిసి సభ్యులు మాచవరపు శివన్నారాయణ, అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిని. బొంతు రాజేందర్ బాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

